## రాయలచెరువు గ్రామ సచివాలయం నందు ఎన్టీఆర్ జయంతి వేడుకలు



యాడికి, మే 28(అనంత ప్రభ )

యాడికి మండలం రాయలచెరువు గ్రామ సచివాలయం నందు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను సచివాలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేలూరు రంగయ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కే కాకుండా భారతదేశానికే సుపరిచితుడులా నిలిచిపోయారని, స్వర్గీయ ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు, ఇప్పుడు తెలుగుదేశం పార్టీని దినదినాభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్లోనే కాకుండా ఎన్ డి ఏ కూటమిలో కూడా తెలుగుదేశం పార్టీని చంద్రబాబు ప్రత్యేక భూమిక పోషిస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మే 28(అనంత ప్రభ)

రాయల చెరువులోని న్యూ వికాస్ స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ, రజిత చిన్న కూతురు హన్విత పుట్టినరోజు వేడుకలు లీలావతి వృద్ధాశ్రమం నందు వృద్ధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వృద్ధులందరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారందరి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. అనంతరం ఆశ్రమంలోని వారందరికీ భోజన వసతిని కల్పించారు. హన్విత ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆశ్రమంలోని వృద్ధులందరూ మనస్ఫూర్తిగా దీవించారు. ప్రతి సంవత్సరము హన్విత ఈ ఆశ్రమం నందు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందని ఆశ్రమ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి, విక్రమ్ కొనియాడారు

## తహసిల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



యాడికి, మే 28 (అనంత ప్రభ)

యాడికి మండల తహసిల్దార్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. మొదట ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అన్నారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అంటూ ఆయన సేవలందించారన్నారు, ఒక నటుడిగా అన్ని వర్గాల ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, మే 28 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు కడ్డీల నాగేంద్ర, వడ్డే మహేష్, బ్రదర్ రాజు మరియు ఆయన అభిమానులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు ఎంతోమంది ఆకలితో అలమటిస్తూ, తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు, అలాంటి అంతర్జాతీయ ఆకలి దినోత్సవ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని జ్ఞాపకం చేసుకొని ఆశ్రమంలో భోజనాలు పెట్టడం మాకెంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్





యాడికి, మే 28 (అనంత ప్రభ )

తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అన్నారు. బుధవారం స్వర్గీయ ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గుండా నారాయణస్వామి మరియు విశ్వనాథ్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహానేతగా ఎన్టీరామారావు చిర-స్థాయిగా తెలుగు వాడి గుండెల్లో శాశ్వతంగా ఉంటారని కొనియాడారు, అలాగే పేదలు రైతులు చేనేతలు మొదలైన అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి అని, పరిపాలన సౌలభ్యం కోసం తాలూకాల నుంచి మండలాలను ఏర్పాటు చేశారని, పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి అని, ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు సుపరిపాలన అందించారని, తెలుగు భాషా సంస్కృతికి ఎనలేని సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తిరంపురం నీలకంఠ, నరసింహా చౌదరి, గన్నె రమేష్, బొట్టు శేఖర్, పూల తోట రవి, సుభాన్, చంద్ర, ఉపేంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నమయ్య జిల్లా కలకడ మండలం కోన గ్రామంలో దాష్టీకం



ఉరవకొండ,మే 28 (అనంత ప్రభ)

స్థల వివాదంలో 60 ఏళ్ల గిరిజన వృద్ధిరాలిపై అగ్రవర్ణాల దాడి.

గతంలో మాలలపై కూడా దాడులు చేసి ఆ గ్రామం నుంచి తరిమేసినట్టు సమాచారం అదే తరహాలో మిమ్మల్ని కూడా తరిమేస్తామని లేదా చంపేస్తామని బెదిరింపులు, ఆమెకు మద్దతుగా ఎరుకల యువ సైన్యం మరియు ఎరుకల ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులకు ఆమెపై జరిగిన దాడిపై మరియు కులం పేరుతో దూసించి విచక్షణారహితంగా దాడి చేసి చరవాని ద్వారా బెదిరించిన సంఘటనపై ఆధారాలతో పిర్యాదు, మంగళవారం అనగా 27/05/2025 తేదీన కేసు నమోదు చేసిన కలకడ పోలీస్ అధికారులు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ..! ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా పోరాట సమితి అధ్యక్షురాలు గుజ్జుల ముత్యాలమ్మ ,హుస్సేన్ మరియు నల్లబోతుల లక్ష్మి పాల్గొన్నారు.

ఎరుకల ప్రజలపై ఎక్కడైతే దౌర్జన్యాలు దాడులు అఘాయిత్యాలు జరుగుతాయో భూకబ్జాలకు గురై జీవనాధారమైన భూములను కోల్పోయి ఉపాధి కోల్పోయి అగ్రవర్ణాల దాడులకు బలై నిరాశ్రయులయి ఉన్నారో వారికోసం ఎరుకల యువ సైన్యం అండగా ఉంటుందని తెలియజేసత్తున్నాం.....!

## కరుట్లపల్లి క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం



కూడేరు, మే 28 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కరుట్లపల్లి క్రాస్ వద్ద బుధవారం రాత్రి 8:00 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనలు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం, కరుట్లపల్లికి చెందిన జక్రిపోతుల సర్దానప్ప , అతని వెంట మరొకరు కూడేరు నుండి కరుట్లపల్లికి ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తుండగా మరియు కూడేరుకి చెందిన ఇద్దరు వ్యక్తులు జయపురంలోని బేల్దారు పని ముగించుకొని కూడేరుకు వెళుతున్న ఇద్దరు వ్యక్తుల రెండు ద్విచక్ర వాహనాలు ఒకటికి ఒకటి ఢీకొనడంతో రెండు ద్విచక్ర వాహనాల్లోని ఇద్దరు వ్యక్తులకు కాళ్లు విరుగగా మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలతో గాయాలు పాలై రోడ్డు పక్కన పడిపోవడంతో గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోను చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలియజేశారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహాత్మ జ్యోతిరావు పూలే ప్రవేశ పరీక్షలో మంచి ప్రతిభను కనబరిచిన విజన్ విద్యార్థులు



యాడికి, మే 28(అనంత ప్రభ)

మహాత్మ జ్యోతిరావు పూలే ప్రవేశ పరీక్షలో నాలుగో తరగతికి చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. ఎస్ ఇషానారెడ్డి నూటికి 91 మార్కులు, డి సిరింతాజ్ నూటికి 91 మార్కులు సాధించి స్టేట్ 11 మరియు 12 ర్యాంకులను సాధించడం జరిగింది. అలాగే వి తేజస్విని 88 మార్కులతో 29వ ర్యాంకును, పి.హరిని 86 మార్కులతో 57వ ర్యాంకును, వి దేవేస్ కుమార్ 85 మార్కులతో 77 వ ర్యాంకును, కే కేదార్నాథ్ 85 మార్కులతో 125 ర్యాంకును, వి యోగేష్ లక్కీ 84 మార్కులతో 158 వ ర్యాంకును, సి తేజప్రతాప్ 82 మార్కులతో 231 ర్యాంకును సాధించారని విశ్వనాథ్ తెలిపారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విశ్వనాథ్ అభినందించారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు

## అర్హులందరికీ ఇళ్ల పట్టాలో పంపిణీ -ఆర్డిఓ హామీ




ఉరవకొండ,28 (అనంత ప్రభ)

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరంతూ ఆర్డిఓ కార్యాలయం మొదట ఆర్ సి పి ఐ పార్టీ ధర్నా చేపట్టింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ సత్య సాయి జిల్లా కార్యదర్శి డాక్టర్ నాగన్న హాజరయ్యారు.

ఆర్డిఓ అర్హులందరికీ ఇళ్ల పట్టాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

రంబాల సతీష్ మాట్లాడుతూ కదిరి పట్టణంలో 34 వార్డుకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో దాదాపు రెండు సంవత్సరాల కాలం నుండి నిరుపేదలైనటువంటి పేదలందరూ ఇల్లు కట్టుకొని అక్కడే జీవనం సాగిస్తున్నారు కనీస వసతులైన కరెంట్ మరియు త్రాగు నిరు.సిసి రోడ్లు లేకుండా జీవనం సాగిస్తున్నారు ఆధునిక అత్యాధునికమైన పోటీ ప్రపంచంలో బ్రతుకుతున్నాం కానీ కనీస మౌలిక వసతులు లేని విధంగా నిరుపేదలు జీవనం సాగేస్తున్నారంటే ఎంతటి దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో బ్రతుకుతున్నారు ప్రభుత్వాలు ప్రభుత్వాధికారులు సిగ్గుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఉన్నవాడు ఎవడైనా భూమిని ఆక్రమిస్తే సౌకర్యాలని కల్పించి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ అధికారులు చూసుకుంటున్నారు ఈరోజు ఒక పేదవాడు కి కనీస సౌకర్యాలు కల్పించడం విఫలమవుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ఎర్రకోట కాలనీలో జీవిస్తున్నటువంటి నిరుపేదలందరికీ మౌలిక వసతులు తో పాటు పట్టాలు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఆర్సీపీఐ రాష్ట కమిటీ సభ్యులు శివకోటి రాజు మరియు మంగాదేవి.సుగుణమ్మ, జిల్లా నాయకులు రియాజ్.అంజినమ్మ. వెంకటలక్ష్మిమ్మ తదితరులు పాల్గొన్నారు

## మహానాడుకు బయలుదేరి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



కూడేరు, మే 28 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రం నుండి కడపలో జరుగు మహానాడు కార్యక్రమానికి బుధవారం రోజున మండల తెదేపా నాయకులు బాటా వెంకటేశులు,జయప్రకాష్ గౌడ్, గొల్ల వెంకటేష్, ఎద్దుల సుధాకర్, బొమ్మయ్య, రాయమ్మ వెంకటేష్, సన్నీ రెప్పల నారాయణస్వామి, శ్రీధర్ , బషీర్, అబ్దుల్, సుబ్రహ్మణ్యం, ఇమామ్ హుస్సేన్, ఎర్రి స్వామి, శివ ప్రసాద్ నాయక్ తదితరులు బయలుదేరి వెళ్లారు.

## కూడేరులో ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కూడేరు, మే 28 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జండా కట్ట వద్ద ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం రోజున మండల తెదేప నాయకులు ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పూజల నిర్వహించి ఎన్టీ రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగా లలితమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు, జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశులు, బొమ్మయ్య, నారాయణ స్వామి, గొల్ల వెంకటేష్, అంకే బీమా,మలోబులు, ఎడమల ధనుంజయ, భాష, నీళ్ల శివ, ఎద్దుల సుధాకర్,కుమ్మర సుబ్రహ్మణ్యం, చిన్న ఈశ్వరయ్య, జయపురం మర్రి స్వామి, నరసింహులు, టిడిపినాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బయలుదేరి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు



కూడేరు, మే 28 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామం నుండి బుధవారం రోజున కడపలో జరుగు మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు అరవకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.

## చింతలాయపల్లి గ్రామంలో నీటి సమస్యను తీర్చిన బొంబాయి



యాడికి, మే 28 (అనంత ప్రభ )

యాడికి మండల పరిధిలోని చింతలాయపల్లి గ్రామంలో గత వారం రోజుల నుండి గ్రామంలోని నీటి విద్యుత్ మోటారు మరమ్మత్తులకు గురి కావడం వల్ల గ్రామ ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారన్న విషయం తెలుసుకున్న యాడికి మండల వైసిపి సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు ట్యాంకర్ల సహాయంతో గ్రామ ప్రజలకు నీటిని అందించడంతో గ్రామ ప్రజలు బొంబాయి రమేష్ నాయుడుని అభినందించారు

## న్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని




కళ్యాణదుర్గం, మే 28 (అనంత ప్రభ )

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేసిన నాయకుడు, సామాన్యులకు సైతం రాజకీయాలను చేరువ చేసిన మహోన్నత శిఖరం, తెలుగుజ్యాతి ఔనత్యాన్ని దశ దిశల వ్యాప్తి చేసిన ధీరుడు, రెండు రూపాయల కిలో బియ్యం అందించి పేదల ఇంట్లో ఆపద్బాండావుడిల, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాటి ఢిల్లీ పాలకుల గుండెల్లో దడ పుట్టించిన నాయకుడు అన్న నందమూరి తారక రామరావు గారి 102 వ జయంతి సందర్బంగా ఆ మహనీయుడికి మహానాడు వేదికపై ఘన నివాళి అర్పించిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు...